16 పేజీలు సంపుటి 5 సంచిక 24 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 1-6-77 1 రూపాయి

కాగడా

అరెస్టయిన తారతో పరకాయ ప్రవేశం

కలలు కూలిపోయాయి: తారగారి కలత

ఇబ్బందిలో పడ్డ ఓ మనిషి తిరిగి చూడు

కొత్తచిత్రాలు: సమీక్షలు: కొత్తసంగతులు



విజయలలిత: బ్రోతల్



సబ్బు బిళ్ళలూ గోధుమ రవ్వ సంచులూ కేన్వాస్‌కు తెస్తున్నారీమధ్య కొంప కొంపకి కొంతమంది వర్కింగ్ గరల్స్. ఇంట్లో పెళ్ళాంలేని అవకాశాన్ని పురస్కరించుకుని ఆ పిల్లను కూర్చోబెట్టి "ఎన్ని సంచులమ్మితే నీకెంత వస్తుంది? నెలకెంత సంపాదించుకుంటే సరిపోతుంది?" అన్న ప్రశ్నలేవో అడుగుతున్నాడు గిరిబాబు! కూర్చున్న తీరునుబట్టీ, ముఖంలోని ఆలోచనను బట్టీ, అతడడిగిన వివరాల్ని బట్టీ, కాంచన సగం దార్లోకి వచ్చిందనే అనిపిస్తోందిక్కడ! రానున్న చక్కని చిత్రం 'ఇంద్రధనుస్సు'లో ఒక దృశ్యం!

ఉత్తరాలు

ఓ మనిషీ తిరిగి చూడు పరిస్థితి ఏమిటి?!

ఫిలిం సబ్సిడీ సంఘ సభ్యుని సూటి ప్రశ్న!

శ్రీ కాగడా శర్మగారికి సప్రేమ నమస్కారములు.

ఇవ్వాళ ఉదయం శ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు గారు హైదరాబాదులో మా ఇంటికి వచ్చారు. మాటల సందర్భములో మీ ప్రసక్తి వచ్చింది. కాగడా (1-5-77 సంచిక) తెప్పించి చూచాను. ఆ తర్వాత మీకీ లెటరు వ్రాయాలని నిర్ణయించుకున్నాను. ఆయన విపరీతమైన పనుల ఒత్తిడిలోనూ పరిషత్ కార్య వర్గ సమావేశాలలోనూ ఉన్నారు కనుక వీలు వెంట మిమ్మల్ని కలియనవచ్చు. ఇందులో రాజకీయ సమస్యలు చలనచిత్ర సమస్యలు కూడా ఇమిడి వున్నాయి గనుక ఇటు రాష్ట్రప్రభుత్వ ఫిలిం సబ్సిడీ సంఘ సభ్యునిగా చిత్ర పరిశ్రమతోనూ, అటు వెంకటేశ్వర్లుగారి మిత్రునిగా సభ్యునిగా పరిషత్‌తోనూ సంబంధాలు ఉన్నాయి కనుకనూ నేనీ లేఖ వ్రాస్తున్నాను. మన్నించండి.

(1) పిరాట్ల వెంకటేశ్వర్లుగారు మీకు వ్రాసింది పర్సనల్ లెటరు. మీ మీద అభిమానంతో వ్రాసిన ఉత్తరమది. దానిని మీరు అచ్చువేశారు. కాబట్టి ఇప్పుడు చేయగలిగిందేమీ లేదు.

(2) పోతే "పరిశ్రమపై జనతా లీడర్ విమర్శ" అన్న హెడ్డింగ్ అపార్థాలకు దారి తీస్తుంది. శ్రీ వెంకటేశ్వర్లు విద్యార్థి పరిషత్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి మాత్రమే. జనతా ఒక రాజకీయపక్షం. పరిషత్ 'జనతా'తో పుట్టలేదు. జనతాలో లీనం కాలేదు. విద్యార్థి సంస్థగా దాని అస్తిత్వం దానికుంది. ఉదాహరణకు కొన్ని సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖకు నేను అధ్యక్షునిగా ఉన్నాను. నాటికీ నేటికీ నాకు రాజకీయాలతో సంబంధంలేదు. పరిషత్ కార్యకర్తలంతా ఏదో ఒక రాజకీయపక్షపు కార్యకర్తలు కానక్కరలేదు. ఈ విషయం మీకు స్పష్టం చేయడం అవసరం.

(3) మిమ్మల్ని ఎవరూ అపార్థం చేసుకోలేదు. ఎమర్జన్సీ కాలంలో మీరు శ్రీ వెంకటేశ్వర్లుకు ఇంకా కొందరు నాయకులకు ఆశ్రయమిచ్చినందుకు జాతి మీకు ఋణపడి వుంటుంది. మీ వలనే అరవై వేల కుటుంబాలు ఈ 'వాంటెడ్ మెన్' కు ఇరవై నెలలు ఆశ్రయమిచ్చి పోషించాయి. వారి సేవా ఫలితమే 1977 లో వచ్చిన రెండవ స్వరాజ్యం. ఎమర్జెన్సీకి ముందుకూడా జె.పి. ని సమర్థిస్తూ మీరు వ్రాసిన సంపాదకీయాలు నాబోటి అసంఖ్యాక పాఠకులను ఆకర్షించాయి. కాబట్టి జాతి క్లిష్ట తరుణంలో వున్నప్పుడు గురుతరమైన మీబాధ్యత నిష్కామంగా మీరు నిర్వహించారు. అందుకు "ఏ అద్వానీ గారితోనో ఫొటోలు తీయించుకుని పత్రికలలో వేయించుకోవడం" (మీ మాటలు 1-5-77 కాగడా 9 వ పుట 2 వ కాలం) మీకు తగిన ప్రతిఫలం కాజాలదు. అలాంటివి మీరు ఆశించి కూడా ఈ పని చేసిఉండరు.

(4) కాకుంటే సమయం వచ్చింది కనుక సీరియస్‌గా మీకు కొన్ని సంగతులు వ్రాస్తున్నాను. చిత్ర పరిశ్రమలో కొందరి ధోరణి ఏమీ బాగో లేదు. చిత్ర "పరిశ్రమ" అంటున్నాం కాబట్టి గుట్టుగా వ్యాపారం చేసుకోవడం తప్పేమీకాదు. కాని సినిమా వంటి ప్రచారసాధనాన్ని ఆధారంగా చేసుకొని జాతి విధ్వంసానికి కొందరు పూనుకోవడం దేశద్రోహమే అనిపించుకుంటుంది. చివరకుఎమర్జెన్సీలో కూడా ఈధోరణి మారలేదు సరికదా పెచ్చు మీరి పోయింది. మీరన్నట్టు ఎమర్జన్సీకి భయపడి మనకెందుకులే అని ఊరుకోవడం వేరు, ఎమర్జన్సీ బలం చూచుకొని సంజయ్ గాంధీకి బ్రహ్మరథం పట్టడం వేరు! ఈ రెండింటికీ కొండంత భేదంవుంది!

'ఓమనిషి. తిరిగిచూడు' చిత్రంలో సంజయ్ గాంధీని కల్కి అవతారంగానూ జె. పి. వర్గాన్ని దేశద్రోహులుగానూ చిత్రించవలసిన అవసరం ఎందుకు కలిగింది? (ఈ ఉత్తరం మీకు వ్రాసేనాటికి ఆ చిత్రం సెన్సార్ అయిందేకాని విడుదల కాలేదు. బహుశా ఈపాటికి ఆ దృశ్యాలన్నీ ఆ సినిమాలో తగలబెట్టేశారేమో తెలియదు) బాధ్యతగల సెన్సారు బోర్డుకూడా రాజకీయాలకు అతీతంగా ఎందుకు నిర్వహించలేక పోయింది?? ఇవి తప్పకుండా నేడు చర్చనీయాంశాలు కావలసిందే!

(5) మన సినిమా రచయితలుకూడా ఎమర్జెన్సీ కాలంలో దేశానికి పంచమాంగదళంగానే వ్యవహరించారు. జాతి మొత్తం జైళ్ళలో మగ్గి పోతుంటే తనూ తన పూలదండా, సభల్లో తన శాలువా! ఇంత పెద్ద తెలుగు పరిశ్రమలో ఒక్క శివరామ్ కరంత్ కూడా లేక పోవడం తెలుగు ప్రజలకే సిగ్గుచేటైన విషయం (కరంత్-ప్రభుత్వం తనకిచ్చిన బిరుదును అత్యవసర పరిస్థితి కారణంగా తిరస్కరించారు) అండర్‌గ్రౌండ్ వ్యక్తులకు అన్నం పెట్టి ఆదరించారు మీరు. అయితే జనతా ప్రభుత్వం రాకతో పని అయిపోలేదు, పని ప్రారంభమైంది. అత్యవసర పరిస్థితికాలంలో దేశభక్తులను పట్టించిన వ్యక్తులను మీరు కేంద్రం దృష్టికి తీసుకురావాలి. మా ప్రయత్నాలేవో మేము చేస్తున్నాము. దానితోబాటు సినిమాలలోనూ రేడియోలోనూ సంజయ్‌గాంధీకి వందిమాగధులుగా వైతాళికులుగా మారిన తెలుగు కవుల ద్రోహమూ జె.పి. ని కూసిన కారు కూతలూ చరణ్ సింగ్ దృష్టికి మీరుకూడా తీసుకునిరావాలి. జనతా పరాజయాన్ని కోరి ధనం కుమ్మరించిన నిర్మాతలూ, సంజయ్ గాంధీని కొత్తగూడెంలో గుంటూరులో హైదరాబాద్‌లో నిద్రపుచ్చిన ఏకాంత సేవికలూ—వీరందరినీ మీరు జనతా నేతల దృష్టికి తీసుకురావాలి.

(6) రాజఘాట్ ప్రతిజ్ఞకు అందరినీ పిలవలేదన్నారు. అందరినీ పిలవాలంటే దాదాపు ఒకకోటిమందిని పిలవవలసి వుంటుంది. పోతే జనతావేవ్ చూచి మారిన దేవానంద్ శతృఘ్నులు, దిలీప్‌కుమార్ కన్నా నయమేకదా! 1966లో పాక్ ఏజంట్లుగా పనిచేసిన హిందీ సినీ నాయకులే 1977లో జె.పి.కి వ్యతిరేకంగా మళ్ళీ పనిచేశారు.

(తరువాయి 3 వ పేజీలో)

ముఖచిత్రాలు : అమృతాఫిలిమ్స్‌వారి 'ఈనాటి యీబంధమేనాటిదో' లో జయప్రద : లావణ్యావారి 'గంగ యమున సరస్వతి' లో రోజారమణి!

నిప్పు రవ్వలు

ప్రభుత్వానికే దిక్కులేదు మనకేమి చేస్తారింక !

థియేటర్ల రెంట్లు విపరీతంగా పెరిగిపోయిన కారణంగా కష్టనష్టాల పాలౌతున్న నిర్మాతలు జూలై 15 నుంచి చిత్రాల విడుదలలు స్థంభింపజేస్తామన్నారు ఆ మధ్య. నిర్మాతలకూ పంపిణీదారులకూ థియేటర్ల వారికీ మధ్యవర్తిత్వం నెరపడానికి అంగీకరించారు ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి గారు. గత ఆరవతేదీని యీ సంప్రదింపుల వ్యవహారం సాగవలసింది. కాని ఆలిండియా కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో పడిపోయీ, పర్యవసానంగా ముఖ్యమంత్రి గారు రాజీనామా చేసీ యీ సంప్రదింపులు సాగలేదు. క్రమంగా ఆంధ్ర ప్రభుత్వ రథసారథులు మరికొన్ని గొడవల్లో పడిపోయారేతప్ప నిర్మాతల కష్టసుఖాల్లోకి తిరిగి తలదూర్చలేక పోయారు. కాగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆంధ్ర మంత్రులు ఫిలిం పరిశ్రమ మంచిచెడ్డల పట్ల పూర్వపు ఏకాగ్రతను చూపలేరన్నది తేలిపోయింది. సెంటర్లో వచ్చిన జనతా ఆంధ్రాలోని ప్రభుత్వాన్ని రకరకాలుగా కుదిపి కుదిపి పారేస్తోంది. ఆత్మరక్షణ ప్రధానంగా గల మంత్రులు యిక పరిశ్రమకు చేసే మేలు ఏముంటుంది గనుక ! జూలై 15 లోపల నిర్మాతల అల్టిమేటమ్‌కు జవాబు ఎవరిస్తారు ? ఎవరినుంచి లభిస్తుంది ? ఎవరు మధ్యవర్తిగా వ్యవహరించగలరు ? ప్రస్తుతానికి అంతా అయోమయంగానేవుంది!

ఎవరిలోవుంది దురాశ ? అదే తెలియడం లేదు !

పనిగట్టుకుని శతదినోత్సవాలూ జూబ్లీలూ జరిపించుకుందుకుగాను నిర్మాతలే థియేటర్లకు ఎదురిచ్చి ఆడించుకునే స్థితికి దిగజారారు కాని థియేటర్ల వారి తప్పులేదు అన్నారు యీ మధ్య ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూటరు కాగడా శర్మతో ముచ్చటిస్తూ. హీరోల మెప్పుకోసం నిర్మాతలు ఏనాడో యీ ఎదురిచ్చి ఆడించుకోవడం ప్రారంభించారన్నారు. దసరాబుల్లోడు నుంచి చక్రధారి వరకూ అనేక చిత్రాల్ని చెప్పారు ఉదాహరణకు. ఇందులో అక్కినేని పిక్చర్లూ వున్నాయి, రామారావు పిక్చర్లూ వున్నాయి, కృష్ణ శోభన్‌ల చిత్రాలూ వున్నాయి. "తొమ్మిది పదివారాలు నడిచిన తర్వాత వందరోజులు ఆడమంటారు. ఆడినంతకాలమూ నిర్మాతకు రావలసిన భాగం అక్కర్లేదంటారు. అప్పటికీ రన్ కాకపోతే ఎదురిస్తారు, ప్రిస్టేజి ముఖ్యం. నిజాయితీగా రన్ కావడంకాదు."అన్నా రాయన,

" ఈ మధ్య బాగా హిట్ అయిన ఒక చిత్రాన్ని పెర్సెంటేజ్ బేసిస్ మీదనే రిలీజ్ చేసుకో గలిగాడు ఒక నిర్మాత. తర్వాత పెర్సెంటేజ్ బేసిస్ కన్నా రెంటుమీద ఆడించుకోవడమే తనకు లాభదాయకం అనుకున్నాడు. ఇలావుంటాయి నిర్మాతల ఆలోచనలు " అనికూడా అన్నారాయన! " కాగా ఎగ్జిబిటర్స్‌కు రెంటు సిస్టం నేర్పిందెవరు —?" ప్రశ్నించారాయన !

సినిమాల్ని జిల్లాలవారీగా కొనుక్కున్నవాళ్ళు ఏనాడూ ఎగిబిటర్స్‌కు లోకువే. వాళ్ళడిగింది యిచ్చి ఆడించుకోక తప్పదు. సుభిక్షంగా డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో సాగవలసిన పరిశ్రమ ఏరియాల బిజినెస్ వచ్చాక కుక్కచింపిన విస్తరై పోయింది అనికూడా విచారించారాయన.

"ఎగ్జిబిటర్స్ ఎవరి అదుపాజ్ఞల్లోనూ వుండక అందరి చేతుల్లోంచీ జారిపోతుంటే కొందరైనా తమ అదుపులో వుంచుకుందుకు ఏ డిస్ట్రిబ్యూటరైనా పూనుకుంటే అదీకూడా తప్పుగా కనిపిస్తోంది ! రకరకాల రాళ్ళు వేస్తున్నారు. అపవాదులు ప్రచారం చేస్తున్నారు" అన్నారు కించిత్తు సీరియస్‌గా.

తీగలాగితే డొంకంతా కదలినట్టుగా వుందీ వ్యవహారం. "దురాశ" ఎక్కడుందన్నదీ ఎవరిలో వుందన్నదీ అర్థం కావడంలేదు అస్మదాదులకు !

ఫెర్నాండేస్ కథ ఫెర్నాండేస్ ఖండన !

కమ్యూనికేషన్స్ మంత్రి జార్జి ఫెర్నాండేస్ సంచలనాత్మక జీవిత

(తరువాయి 4వ పేజీలో)



వెడల్పైన వీపూ గుండ్రని బలమైన భుజాలూ సువిశాలమైన నాశికా రంధ్రాలూ మెత్త మెత్తని పసందైన ఎత్తులూ అఖండమైన భవిష్యత్తును సృష్టిస్తాయి ఆడదానికి ఫిలిం పరిశ్రమలో. క్రింద పెదవి కాస్త వెడల్పుగా వుంటే ఏ కొందరైనా శాశ్వతంగా పారేసుకోగలదు బోనులో ! ఈమె పేరు కె. చంద్రలేఖ. తాజ్ మూవీటోన్ వారి హిందీ చిత్రం 'భేడీ త్రిశూల్' లో బుక్ అయింది ఎంత పుచ్చుకుంటుంది ఏమిస్తుంది అన్నవూహలకు మన్ని మనకువదిలేసి ! నిర్మాత లతీఫ్ ఖాన్. దర్శకుడు ఆర్. చంద్ర !

ఉత్తరాలు

(2వ పేజీ తరువాయి)

భయంతోకాదు – బుద్ధిపూర్వకంగా– విద్రోహ చింతనతో.

(7) శర్మగారూ! జనతా ప్రభుత్వానికి సహాయం చేయాలని చాలామంది నటులూ నిర్మాతలూ మద్రాసులో అనుకుంటున్నట్టు వ్రాశారు. చాలా సంతోషం. అస్సెంబ్లీ ఎన్నికలకు ఆ సహాయం చేయవచ్చు. అయితే నా దృష్టిలో సహాయమంటే ఆర్థిక సహాయం మాత్రమేకాదు. జనతా ప్రభుత్వం గాంధేయ సిద్ధాంతాల ప్రాతిపదికమీద ఏర్పడింది. కాబట్టి అహింస, సత్యం దేశభక్తి, శీలనిర్మాణం–ఇలాంటి అంశాలకు ప్రాధాన్యాన్నిచ్చే చిత్రాలను వారు నిర్మించి తెలుగు చిత్రాలను ప్రయోజనాత్మకంగా మార్చడంలోనే వారు జనతా సేవచేయగలరని గుర్తించండి. నిర్మాతల, రచయితల, ముసుగులలో వున్న విదేశీ ఏజంట్లకు అటు ప్రభుత్వమూ ఇటు ప్రజలూ ఇక స్వస్తివాచకం పలుకవలసివుంది. ఈ విషయంలో కాగడా తన వెలుగును ప్రసరింపజేయాలని నేను కోరుతున్నాను.

(8) చిత్రపరిశ్రమ నిర్మాణాత్మకంగా జాతిని తీర్చిదిద్దడంలో సహకరించేటట్లు చూడవలసిన బాధ్యత మీవంటి పాత్రికేయుల మీదవుంది. "చిత్ర పరిశ్రమ విద్యను నీతిని బోధిస్తుందనే నమ్మకంనాకులేదు. కనీసం అవిద్యను అవినీతిని ప్రచారం చేయకుండా వుంటేచాలు. అదే మహాభాగ్యం" అన్న రాజాజీ వాక్యంతో ఈ లేఖను ముగిస్తున్నాను.

డాక్టర్ మదిగొండ శివప్రసాద్
ఎం. ఎ. పి. హెచ్. డి.
హైదరాబాద్-13

కాగడా జవాబు

డా॥ యం. శివప్రసాద్ గార్కి,
నమస్సులు!

మీలేఖను యథాతథంగా ప్రచురించాను. మీ భావాలనుఅభినందిస్తున్నాను. ఎవరికో ఎవరో ఏదో 'సహకరించడం' అన్నది నిజానికి సహకారం కాదు. ధర్మం, కర్తవ్యం. పోతే, జనతా అధికారంలోకి వచ్చింది గనుక మీబోటి పెద్దల బాధ్యతలు కూడా ఎన్నోవున్నాయి. ముఖ్యంగా మన విద్యావిధానంలో మార్పురావాలి. జయప్రకాష్ అంటే ఎవరో సుభాస్‌బోస్ అంటే ఎవరో యీతరానికి సరిగ్గా తెలియనివ్వలేదు మన కాంగ్రెస్ విద్యావిధానం! మనజాతి చరిత్రా మనజాతి నాయకుల చరిత్రా తరతరాలుగా మనజాతికి విద్యావిధానంద్వారా తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుందా లేదా ! గతంగతః! అందుకు ప్రయత్నించండి !

పోతే ఫిలిం పరిశ్రమలో అభ్యుదయ వాదులూ వున్నారు. అవకాశ వాదులూ వున్నారు. 'ఓ మనిషి తిరిగిచూడు' నే మనం ఎందుకు పట్టించుకోవాలి! తప్పు తప్పే. కాదనను! కాని జాతిని చైతన్య స్రవంతిలో ముంచెత్తిన చారిత్ర్యక చిత్రాలు సీతారామరాజునూ బొబ్బిలి యుద్ధాన్నీ ఏ ప్రభుత్వాలు ప్రోత్సహించాయి ? గుర్తించాయి ? కనీసం ఏ పెద్దలు ప్రభుత్వాలను ప్రశ్నించారు వాటికి ప్రోత్సాహం యివ్వలేదేమని!! అలాగే— జాతి సాంప్రదాయాలను నిలుప సమకట్టిన ప్రబోధాత్మక చిత్రం "సుడిగుండాలు" కు ఏగతి పట్టింది! ఎవరు ప్రశంసించారు ఆ నిర్మాతల ప్రయత్నాన్ని!

ఇలాటి మంచీ చెడూ కూడా ఎన్నో వున్నాయి చర్చించుకుపోతే! ఇకనుంచైనా మంచి చిత్రాలకు ప్రోత్సాహమూ అవకాశ వాదులకు భంగపాటూ కలిగేలా ప్రయత్నించాలి మీబోటి పెద్దలూ విద్యా విజ్ఞాన మూర్తులూ! మహారథి వంటి తెలుగు సినిమా రచయిత ఎంతో కృషి చేశారు ఆంధ్రలో జరిగిన మొన్నటి ఎన్నికల్లో జనతాకు గాను! కాగా తెలుగు సినిమా రచయితలందరూ మూలకూర్చోలేదు చేతులు ముడుచుకుని—

—ఎడిటర్

ఎడిటోరియల్

పధ్నాలుగేళ్ళపిల్ల: వాస్తవాన్ని విసిరి కొట్టింది కోర్టుహాల్లో : ఏం చెబుతుంది కోర్టు!?

కోయంబత్తూరు కోర్టులో పెద్ద సంచలాన్ని సృష్టించింది మధ్య ఓ పదహేనేళ్ళ పిల్ల అసాధారణమైన తన 'కాన్వెంట్' వాక్చాతుర్యంతో. కోర్టుకీ పోలీసులకీ లాయర్లకీ కూడా గుండెల్లో 'నయగరా' లు ప్రవహించాయి ఆమె ప్రశ్నలకూ వాగ్దాటికీ!

"అతడు నన్ను లేపుకురాలేదు. నేనే అతణ్ణి లేపుకువచ్చాను. నేను మైనర్నే కావచ్చు. కాని అతడు నా భర్త. ఇప్పుడు మీ జడ్జిమెంటు కారణంగా తల్లిదండ్రులు నన్ను తీసుకుపోవచ్చు. మళ్ళీ యింకో పెళ్ళి చెయ్యదలుచుకుంటే నా శవానికి చేస్తారు. నాక్కాదు. అలాగే మీ చట్టప్రకారం నాకు పెళ్ళీడు వచ్చేవరకూ యీ నాభర్తకేదైనా జరిగింపా— అందుకు మీరూ మీరే బాధ్యత వహించవలసి వుంటుంది...." అందామె!

ఏమనగలదు కోర్టు? ఏంచెప్పగలరు పోలీసులు? లాయర్లు వాద ప్రతివాదాలు కట్టకట్టి మూలదెట్టక తప్పలేదు!

ఆపిల్ల మద్రాసులో బాగా ఆస్తిపాస్తులున్న ఓకుటుంబానికి చెందిన పిల్ల. యీ పధ్నాలుగు పదిహేనేళ్ళ వయస్సులో ఆమె కారుడ్రైవరుకు అలవాటు పడింది. ప్రేమించింది. ఇద్దరూ పూరావిలి పెక్కేశారు. తండ్రి పోలీసు రిపోర్టు యివ్వగా "సెర్చ్" ప్రారంభమైంది. చివరికి దొరికారు కోయంబత్తూరు ప్రాంతంలో. కోర్టులో కేసు! పిల్లవాదం పైన విన్నారు పాఠకులు!

ప్రేమలు వేరు. శారీరకమైన ఆకర్షణలు వేరు. పధ్నాలుగు పదిహేనేళ్ళ పిల్లకు సరికొత్త ఎత్తులొచ్చీ భావాలురగలడం ప్రారంభమయీ యిప్పటికే రెండేళ్ళు అయిపోయింది. "మా అమ్మ కేరక్టరూ మంచిదికాదు. మా నాన్న కేరక్టరూ మంచిదికాదు. ఎవరితో ఎలా సుఖపడుతున్నారో చూసి చూసి నాకూ అలాగే అదేదో కావాలనిపించింది" అందామె ఒక ప్రశ్నకు జవాబుగా! అందుకు తగ్గట్టు కారుడ్రైవరు కుర్రాడు. బాగుంటాడు చక్కటి నిక్కచ్చైన కండలతో పుటపుటలాడుతూ. వయస్సూ కోరికా యిద్దర్నీ ఒకటి చేసింది. అదే "ప్రేమ" కావచ్చు. కులమతాలు అడ్డు రావక్కడ!

ఆ కుర్రాడితో ఆపిల్ల కొన్నివిలువైన నగలుకూడా తీసుకుపోయిందని మరో ఆరోపణ. "నేను కొన్నినగలు తెచ్చేసినమాట వాస్తవమే. కాని యీనగలు పిత్రార్జితం కావు. మా తాతగారి ఆస్తి. కాగా యివి నాకూడా తెచ్చుకుందుకు నాకురైటు వుంది" అంది ఆపిల్ల. అదీ నిజమే!!

చదీచప్పుడూ కాకుండా తల్లిదండ్రులు ఆపిల్లనూ కుర్రాణ్ణి పట్టుకొచ్చేసి మొన్ననే వివాహం జరిపించేశారు మద్రాసులో. డ్రైవరుకు ఆ పసందైన పడుచుపిల్లకు భర్త హోదా వచ్చింది. దానితోబాటు ఎయిర్ కండిషన్డ్ కొంపొకటీ కొంతఆస్తీ దక్కింది! విన్నవాళ్ళందరూ ఎంతో సంతోషించిన సందర్భమిది.

చట్టప్రకారం 18 ఏళ్ళకు "పెళ్ళీడు" వస్తుంది ఆడపిల్లకు. కాని యీ ఆమోవియా యుగంలో పన్నెండేళ్ళకే ఎత్తులూ లోతులూ ఏర్పడి పోతున్నాయి. పదమూడేళ్ళకే ఏదో ఏదేదో కావాలనిపిస్తోంది. పదిహేను వచ్చేప్పటికి "రెగ్యులర్ హాబిట్" లో పడిపోతోంది. ఏం చేస్తాం! అది అంతే!

కులాంతర వివాహాలూ, ఆర్థికమైన హెచ్చుతగ్గుల్ని తొలగించే ఆదర్శ వివాహాలూ అభినందనీయాలే. కాని పెళ్ళిళ్ళు అయిన కొన్నాళ్ళకి ఎవరికివాళ్ళకి "నేనెంత తప్పుచేశాను జీవితంలో" అనిపించినప్పుడే వస్తుంది చిక్కు. బండికికట్టిన ఎద్దుల్లో ఒకటి మునిసిపల్ ఎద్దూ రెండోది గానుగెద్దూ అయినప్పుడు ఆబండి నడవదు. పెంటకుప్ప చూడగానే నిలబడిపోతుంది అలవాటుగా మునిసిపల్ ఎద్దు. అదిలించి బెదిరిస్తే గానుగెద్దు ఆ పెంటకుప్పచుట్టూ తిరుగుతూ కూర్చుంటుందేతప్ప రోడ్డుమీదకు పోయి ముందడుగు వెయ్యదు!

ఆదర్శంగానూ తగు ఔన్నత్యంగానూ భావించి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళెందరో ఆ తర్వాత "కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి" పతనమై పోయామన్న బాధలు పడుతున్నది నిజం! అలవాట్లలోనూ సంస్కారములోనూ మనస్సుకీ మేధస్సుకీ చెందిన విషయాల్లోనూ యిద్దరూ సరిసమానంగా పెరిగినప్పుడే ఆ దాంపత్యాలు రాణిస్తాయి. ఆడపిల్లకు అందంగా ఎదిగిన ఎత్తులూ, మగవాడికి ఒళ్ళంతా వచ్చిన కండలూ, ఎంతోకాలం కట్టిపారెయ్యలేవు యిద్దర్నీ. వీటికి మించినదేదో కావాలి. అదిలోపించడం నూటికి తొంభై అయిదు కేసుల్లో సర్వసహజం. మూణ్ణెల్ల యౌవనానికి చెందిన ముచ్చటకోసం జీవితాల్ని నరకప్రాయం చేసుకోవడం ఆదర్శం కాబోదు!

అట్టడుగున బ్రతుకుతూ అలవాట్లు మార్చుకోలేనికులాల క్షురజాతి అభివృద్ధికి రావాలన్నా, ఉన్నతకుటుంబాల్లో మరింత సంస్కారం వికసించాలన్నా అందరికీ "ఉచిత విద్య" అవసరం కొంత పరిధివరకైనా. విద్యయొసగును వినయంబు! విద్యవల్ల సంస్కారం సభ్యత సదభిరుచులూ పెంపొందుతాయి. అది (విద్యావిధానం) మారనిదే కులాంతర మతాంతర వివాహాలవల్లా మద్యపాన నిర్బంధ నిషేధాలవల్లా ప్రయోజనం వుండదు 'ప్రభుత్వాధినేతల' మూర్ఖత మాత్రమే మిగిలిపోతుంది!

—ఎడిటర్



పెళ్ళయినపిల్ల! అనుభవాల్లో అంతో యింతో పండించుకునే వుంటుంది బ్రతుకును. అయినా కళ్ళలో ఏదో సరికొత్త కాంక్ష రగులుతోంది. చెక్కిళ్ళు ఏకొత్త రాపిడినో కోరుకుంటున్నట్టు నిగ నిగలు కులుకుతున్నాయి పల్చని పైటను అంతుబట్టడంలేదు అంతంత సుతిమెత్తని ఎత్తుల్ని దాచడం ఎలా అన్నవిషయంలో! శుభ చూసే యీచూపులో తరించి శోభనాన్ని జరుపుకోగల అదృష్టజాతకుడు ఎవరు అన్నది 'గంగ యమున సరస్వతి' లో తెలుస్తుంది!

నిప్పు రవ్వలు

(3వ పేజీ తరువాయి)

గాధను తెరకెక్కిస్తున్నారు ఒక హిందీ నిర్మాత. ఫెర్నాండేస్ పాత్రను సంజీవ్ కుమార్ నటిస్తున్నారు. డిఫెన్స్ మంత్రి శ్రీజగ్‌జీవన్‌రామ్ ప్రారంభోత్సవం జరిపారు దగ్గరుండి.

ఈ చిత్రానికీ యీ చిత్రకథనానికీ నాకూ ఏ సంబంధమూలేదు. నా జీవితాన్ని గురించి నేను ఎవరికీ ఏదీ చెప్పలేదు. చివరికి నా భార్యకు కూడా నా అండర్‌గ్రౌండ్ విషయాలు చాలావరకూ తెలియవు. కాగా వాళ్ళ (నిర్మాతల) కథేమిటో కధన మేమిటో నాకుతెలియదు. నాకు తెలియనంతవరకూ నేను చెప్పనంతవరకూఅదినాకధ కానేరదు అన్నారు వార్త విన్న జార్జిఫెర్నాండేస్! ఫెర్నాండేస్ ఖండన పత్రికల్లో వచ్చాక నిర్మాతలు"అది ఫెర్నాండేస్ కధ కాదు. ఫెర్నాండేస్ వంటి ఒక వ్యక్తి కధ" అన్నారు వేరేదారి లేక. ఫెర్నాండేస్ జీవితగాద అని చెప్పివుండకపోతే యిన్ని సమస్యల్లో తలమునకలౌతూ కూడా డిఫెన్స్ మినిస్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొనే అవకాశం ఎలా లభిస్తుంది గనుక!

అధికారంలోకి వచ్చిన వాళ్ళని అర్జంటుగా కాకాపట్టడానికి అనేకమంది తయారౌతారు. ఈనిర్మాతలకు ఫెర్నాండేస్‌మీద అర్ధాంతరంగా యింత ప్రేమ ఎందుకు ముంచుకొచ్చిందో యిప్పుడప్పుడే చెప్పలేం!

తనంత తనే చెప్పుకోలేని పరిస్థితి ఆయనది!

ఫెర్నాండేస్‌వంటి సాహసికుల జీవితగాధలు జనానికి అవసరం కాదని కాదు యిక్కడ కాగడా ఉద్దేశం. ఈ కధ తనది అని ఫెర్నాండేస్ ఒప్పుకోని ఒక కల్పిత గాధను ఫెర్నాండేస్ కధ అనిపించేశా తీద్దామనుకోవడంలోని నిర్మాతల ప్రయత్నాన్ని మాత్రమే అధిక్షేపిస్తున్నాం. తను అండర్ గ్రౌండ్‌లో వున్నప్పటి సంఘటనలనూ రహస్యాలనూ యిప్పటికీ బయట పెట్టడం లేదు ఆయన. బరోడా డైనమెట్ కేసులో తన పాత్ర గురించి (కోర్టులో కేసు విత్‌డ్రా అయిపోయిన

(తరువాయి 14 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

కె. పి. శాస్త్రి —గుంటూరు

శ్రీమతి ఇందిరాగాంధీ ఎమర్జన్సీ డిక్లేర్ చేసి జయప్రకాష్‌ను అరెస్టుచేస్తున్న సందర్భంలో ఆయన ఒకమాట అన్నారు పోలీసుఅధికారులకూ శ్రీ చంద్రశేఖర్‌కూ వినబడేలా. ఆమాటమీకు గుర్తుందా?

వుంది. "వినాశకాలే విపరీతబుద్ధి" అన్నారాయన! నిష్కామబుద్ధిగా బ్రతికే ఏవ్యక్తి ఏది మాట్లాడి నా దానికో అర్థం తప్పకుండా వుంటుం దన్నది మరోసారి ఋజువైంది. అంతేకాదు. మరోసంగతి. బీహార్ ఉద్యమం ప్రారంభమైన తర్వాత, తను లాఠీదెబ్బనుంచి తప్పించుకున్న తర్వాత, శ్రీ జయప్రకాష్ శ్రీమతి గాంధీని కలుసుకుందుకు ఢిల్లీ వెళ్ళారు. శ్రీమతి గాంధీ'యింటర్వ్యూ'యిచ్చిం ది. ఒక పత్రిక ఒక కార్టూన్ వేసింది. ఇందిర పదితలకాయలతో రావణా సురిడిలా సింహాసనంమీద కూర్చు న్నది. క్రింద రెండు వరసల్లోనూ బారువాలూ ఓంమెహతాలు బన్సీలాల్ లూ కూర్చుని వున్నారు కిరీటాలు పెట్టుకొని కుంభకర్ణుడు, యింద్రజిత్తు అకంపన ప్రకంపనుల్లా! సముచిత మైన సలహా చెప్పడానికి సభలోకి వచ్చిన జయప్రకాష్‌ను గౌరవించలే దామె.కనీసం కూర్చోమని సీటుకూడా చూపించ లేదు. "ఏం? కోతీ! ఎందు కొచ్చావ్?" అంది. జయప్రకాష్ వెంటనే అంజనేయుడుగా మారాడు. తోకతో ఆమెకంటె ఉన్నతమైన సీటును తను నిర్మించుకుని దానిమీద కూర్చున్నాడు. ఇందిర ముఖంలోకి వేలు చూపిస్తూ హెచ్చరించాడు."అన్నీ తెలిసినదానివి. అఖండుడైన మహానా యకుడికి పుట్టినదానివి. నువ్వు తప్పు చెయ్యకూడదు. తప్పుచెయ్యడం సృష్టి సహజం. తప్పును ఒప్పుకోవడం దైవసమానం. నువ్వు తప్పులు ఒప్పు కుని సవరించుకోకపోతే నీ వంశం నాశనమైపోతుంది. నీలంక (రాజ్యం) పాడైపోతుంది. నువ్వు దిక్కులేని చావు చస్తావు. నీ వాళ్ళందరూ నీకళ్ళ ముందే కూలిపోతారు." అని! ఏం జరిగిందిప్పుడు? ఆ కార్టూన్ ఫలించ లేదూ! ఆయన వీరాంజనేయుడుగా విజృంభించలేదూ!

సంజయ్ గాంధీకి పైలెట్ క్వాలిఫికేషన్ లేదు. క్వాలిఫికేషన్ లేనివాడు విమానం నడపకూడదు. సంజయ్‌గాంధీ టేకాఫ్ లేండింగ్ కూడా చేశాడు పైలెట్‌గా హైదరాబాద్‌నుంచి తిరుపతికి. అదే విమానంలో, లైసెన్స్‌లేని సంజయ్ గాంధీ పైలెట్‌గా వ్యవహరిస్తూండగా కొత్తరఘురామయ్య (విమాన వ్యవహా రాలశాఖామంత్రి) ముఖ్యమంత్రీ కూడా ట్రావెల్ చేశారు?!? మీవ్యాఖ్య?!

సంజయ్‌గాంధీ అర్థాంతరంగా అమ్మ కారణంగా తనకొచ్చిన హోదాతో ముంచాడు వాళ్ళందర్నీ! లేకపోతే "మీ తాతకు సేవచేశాం, మీ నాన్నకు చేశాం, మీ అమ్మకు చేస్తున్నాం, మీ ముత్తాతకు చేశాం, యిప్పుడు నీకు చెయ్యడానికి సిద్ధంగావున్నాం, నీ పాద ధూళితో మా ఆంధ్రదేశం తరించింది అనగలరావీళ్ళు తెలుగు చారిత్ర్యక రక్తమే వీళ్ళలో ప్రవహిస్తూంటే! పాపం కొత్తరఘురామయ్య వయస్సె క్కడ! నిన్నగాక మొన్న అమ్మ కార ణంగా సడన్‌గా లీడరైపోయిన సంజయ్‌గాంధీ లీలావిలాస శృంగార జీవిత మెక్కడ! ఆరోజుల్లో అందరికీ అంతా అయోమయమే! ఎవర్ని ఏమన గలం!—



ఈగుహ ఎక్కడుందో ఏగుహకు దారితీస్తుందో గుంత్రంగా ఫుట్‌బాల్‌లా ఎదిగిన యీపిల్ల స్వేచ్ఛగా దారిచూపిస్తే తప్ప గ్రహించలేం మనం! ఎత్తులు వుండవలసిన చోట ఎత్తులూ, సన్నాలు వుండవలసినచోట సన్నాలూ లేకుండా నిలుపు నిలుపునా ఒకేలా, ఎక్కడ చూసినా వక్షంజంలాగే ఎదిగిన ఆడపిల్లల్లో కూడా ఒక్కొక్క రకం ఆకర్షణ కనిపిస్తుంది! ఇలా వూరిన వాళ్ళందరూ బాగుండరు. జయలలిత మాత్రమే ఎందుకింత షడ్రసోపేతంగా కనిపిస్తోందన్నది "సింగన్న శపథం" లో తేల్తుంది మనకు!

పి. పార్థసారధి-ధర్మవరం

ఇద్దరు యువకులు పోతూ వుంటారు. ఆడ ది కనబడితే పోజులు కొడతారు. కాని మగవాడు ఒక్కడు పోతున్నప్పుడు ఇద్దరు ఆడవాళ్ళు కనబడితే తలవంచుకుని పోతాడు. ఇద్దరు కనుక తిరగబడి కొడ తారని భయమా?

పైట వెనకనుంచిముందుకు కప్పు కుని తనదారిన తనుపోయే ఆడదాన్ని ఎవరూ ఏమీ చెయ్యలేరు.ఆమె కూడా యిటు కళ్ళప్పగించినప్పుడే పోజులు పోతాయి గుండెల్లోకి. ఒక్క మగవాడే వుండి యిద్దరాడవాళ్ళు కనబడ్డప్పుడు పోజులుకొడితే తంతారని భయపడ కండి.ఇద్దరున్నప్పుడే మరింత ప్రయో జనకరంమనకు. ఒకత్తె వీక్ అయినా రెండోది ధైర్యం చెబుతుంది దొరికిన అవకాశాన్ని ఒదులుకో కూడదని!కనీ సం రెండవదయినా రెస్పాన్స్ఇస్తుంది!

యం. శేషాద్రినాయుడు-రాయపూర్

ముత్యాలపల్లకిలో కాలేజీ సెలవుల్లో జయ సుధ రోజారమణి వాళ్ళ వూరు పోతున్న ప్పుడు ఒకచోట ఇద్దరూ హుషారుగా పరుగు పెడతారు. ఆ సందర్భంలో రోజా రమణి పొత్తికడుపు క్రిందిభాగం పరి కిణీ మడతల్లోంచి యిండియా మేప్‌లా కనబడింది. ఆ సీన్ చూసి ఎలా ఫీలయా రు మీరు?

నాకు కనబడలేదు. మీరు చెప్పినా నమ్మకం కలగడంలేదు.ఇంకా అంత ధృడంగా బలంగా వుందంటారా అంత స్ఫుటంగా కనబడ్డానికి! మీవూహ అయివుంటుంది!

డి. రమేష్ - అనపర్తి

నిన్న మొన్నటిబాలతారలు నేడు వయస్సు లోకి వచ్చారు.వీరందరికీ సాటికుర్రాళ్ళతో నటించాలన్న కుతూహలానికి బదులు తండ్రి వయస్సున్న అక్కినేనితోనే నటిం చాలని వుందంటారు! కారణం?

అక్కినేనిఅంటేఅర్థం బాక్సాఫీసు.సిని మాఆడదానికి సహజంగా యూత్ కాదు ముఖ్యం, అంతస్తు! అంతస్తూ అంతకు మించిన ఆర్థిక వసతీ ఏర్పడుతుందనుకుంటే సినిమా ఆడది అక్కినేనినే కాదు అరవై ఏళ్ళ ఆత్మారామ్‌ను కూడా గౌరవిస్తుంది "అందలా"లెక్కించి !!

సంజయ్‌గాంధీ శృంగార కాండ రాస్తు న్నారు మీరు. ఆ విధంగా మీరు ఫీల్డులోని ఒకరిద్దరు సంజయ్‌తో ముడిపడ్డ తారలను మరింత పైకి లేపుతున్నారనిపిస్తోంది. ఆనాటి అంతవాడితో పోయిన ఆడదాని మీద అసహ్యానికి బదులు క్రేజ్ ఏర్పడు తుందన్నది మరచిపోకూడదు మీరు ఏమంటారు?

మీకున్న బుద్ధి గ్రాస్పింగ్ నేవరూ వీళ్ళకుండద్దూ? రేపు నామీద పడి తెగ ఏడుస్తారు చూడండి!

పెమ్మరాజు రామకృష్ణ-ఉండి

మా పక్కింటావిడకు మోడల్ బేలట్ పేపరు చూపెట్టి మీఓటు ఎవరికో దీని మీద ముద్ర గుద్దండి, అన్నాను. ఆవిడ ఆవూదూడ మీద గుద్దింది ముద్ర. నా కేండేటు (జనతా) లక్ష ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆవిడకెందుకంత భక్తి కాంగ్రెస్ మీద?!

ఎన్నాళ్ళు సాగినా ఎన్నేళ్ళుపోయినా ఆడదానికి తొలిప్రేమా తొలిరోజూ తొలిఘట్టం మరపుకురావు, హాంట్ చేస్తూనే వుంటాయి. తరతరాలుగా మన 'ఆడది' కాంగ్రెస్‌కు ఓటెయ్యా దం నేర్చుకుంది. అదిపొమ్మంటే ఒక్కసారిపోదు. అందునా అక్కడు న్నది మరోసాటి ఆడది (ఇందిర)! ప్రతి ఆడదానికీ సాగదుగాని, ఇందిరా గాంధీ లాగ బ్రతకాలనే వుంటుంది. మొగుడన్న వాడొకడు అడ్డంలేక పోతే!!

మరోపదేళ్ళు పోయాక జనతాకూడా మొన్నటి కాంగ్రెస్‌లాగే తయారైతే?

చస్తేకాదు! జనతా అయిదారుగురు కూటమి!ఏనుగూ సింహమూ పామూ ముంగిసా పిల్లీ ఎలకా ఎప్పటికైనా వాటిలో అవి కొట్టుకుని గిల్లుకుని చచ్చే ప్రమాద ముంటుందేగాని మన కలాటి ప్రమాదంరాదు, రాగా పోగా మనం మధ్యలో దూరకూడదు!!

ఎన్నోమంచివేషాలు వేస్తున్నా యింకా

ఎడిటర్స్ మెయిల్

సత్యనారాయణ విలన్ వేషాలు వేస్తూ హీరోలచేత తన్నులు తింటూనే వుండ డానికి కారణం?

తినగల విగ్రహం వుండడం ఒకటే అతడు చేసుకున్న పాపం! అదేరాజ బాబును అంతగా తంతే చూడగలమా! కొట్టేవాడికేకాదు తినేవాడికీన్నూడా ఒంట్లో ఓపికుండాలన్నది తేల్చిపారే శారు సత్యనారయణా ఫెర్నాండేసూ!!

రాజువెడలె చిత్రంలో జయసుధ తుపా కిలో తూటాలు నింపుతున్న ఘట్టం చూసి నప్పుడు మీకేమనిపించింది?

ఇకనావల్లకాదు, లాభంలేదు, రేపు మళ్ళీ వస్తాను అన్నాట్ట యీమధ్య ఓ డబ్బున్న కుర్ర పొడ్యూసరు పైపైకి వస్తున్న 'పెద్ద' తారతో ఓ అర్ధ రాత్రి! మరేం బాధపడొద్దు, సిగ్గు పడొద్దు పడుకోమని బుజగిస్తూ ఆమె అలాగే ఏదో చేసుకుందట కాస్సేపు! ఆ మిత్రుడు నాకాసీను చెబుతుంటే మీ రన్నసీను గుర్తుకొచ్చి తెగనవ్వు కున్నాను!!

మల్లేశం దుస్స-వరంగల్

తొంభైయ్ ఏళ్ళ కాంగ్రెస్‌ను శపించి చిత్తుచేసి పారేసిన జె. పి. నితల్చుకుంటు న్నప్పుడల్లా ఓడిపోయిన కాంగ్రెస్ రథ సారథుల భావాలు ఎలావుంటాయి?

గజదొంగల్ని వశం చేసుకుందుకు అడవుల పాలైపోయి తిండీ నీళ్ళూ లేకుండా తిప్పలు పడుతున్న రోజుల్లోనే ఏవెనకనుంచో చంపిపారేసి ఏ గజదొంగో చంపేశాడని చెప్పేస్తే ఎంతబాగుండేది—ఆ నెహ్రూకి బుద్ధిలేదు యితణ్ణిగౌరవించి గౌరవించి మన పీకలమీదకు ఒదిలాడు పాపాత్ముడు అనుకుంటూవుంటారు!

సాతులూరి కృష్ణమోహన్-గుంటూరు

నలగ్గా నలగ్గా అందాలు దెబ్బ తింటా యంటారు డాక్టర్లు. మీరేమో నలిగిన కొద్దీ నిగనిగలూ బరువులూ పెరుగుతా యంటారు! ఏదినిజం?

నలుగుడుకు తగ్గ 'జ్యూస్'పడ్డప్పుడూ తిప్పలకు చెందిన తిండి తిన్నప్పుడూ నలుగుడేమీ చెయ్యదు! అది వ్యాయామంతో సమానం! తెగతాగి సరైన తిండి తినకపోతేఎంత అనారోగ్యమో తెగనలిగి నీరసిల్లి ఏవీ పడకుండా పడుకుంటేకూడా అంతే నష్టంఆడపిల్ల విగ్రహానికి !

సువ్వారి వెంకునాయుడు -వెంట్రాయనిగూడెం

కాగడా వెల మరీ రూపాయి. పేజీలు చాలా తక్కువ. అరగంటకూడా పట్టడం లేదు చదవడానికి. మరొక్క నాలుగు పేజీలు ....గురూ?

నాకూవుంది ఆకోరిక. కాని ఏం లాభం? ఒక్కరీము కాగితం నిఖార్సైన పట్టులంగారేట్బు మించిపోయింది. బ్లాక్‌మేకింగ్ కాస్ట్ తల్చుకుంటే భయం వేస్తోంది. యీ వెలతో యీపేజీలతో పత్రిక పంపించేసి యింటికొచ్చేప్పటికి ప్రాణం వాలొస్తోంది! మంజుల ఫోన్‌మీద ఫోన్ చేస్తే 'ప్రెస్‌షో'కి వెళ్ళానని చెప్పిస్తున్నానుకూడా అప్పుడప్పుడు!!

ఎస్. ఆర్ అవధాని-రాజమండ్రి

జీవితనౌకలో తడిసిన జయసుధను శోభన్‌బాబు ఎత్తుకుని వస్తున్న సీను చూశాక నామిత్రుడుకి నిద్ర రావడం లేదు ఏంచెయ్యమంటారు?

అంతకంటె లావులూ బరువులూ ఎత్తులూ వున్నాయి మనవూళ్ళో! ఏ బొబ్బర్లంక రేవు మూలకో పట్టుకుపోయి ట్రై చెయ్యమనండి ఒకామెను! కూర్లమార్కెట్ ఎగువకు నడిచి జంక్షన్‌దాటిపోతే దొరుకుతుం దొకామె మాణిక్యం అని! ట్రైచేసి చూసి రిజల్టు రాయమనండి!నేనోసారి ట్రైచేసి చూశాను ఊబలంక కాల వలో పారేసి! ఆ తర్వాత....లబో మంటున్న నన్ను బయటకులాగి పారెయ్యడానికి నలుగురవసరమయారు! మరీ తడపడంమంచిదికాదుమనకి!

గతసంచికలో షర్టువేసుకుని పెద్ద కళ్ళ జోడు పెట్టుకున్న వాణిశ్రీని చూస్తే మాజీ సమాచారమంత్రి శుక్లా జ్ఞాపకం వచ్చాడు నాకు. నా ఫ్రెండ్‌కి కూడా అదే ఫీలింగ్ వచ్చింది! వాణిశ్రీలో శుక్లా ఎందుకు కనిపించాడంటారు?

పైపైకివెళ్ళి పొజిషన్ పెరిగిపోయిన తర్వాత శుక్లాకే వాణిశ్రీకే కాదు చాలా మందికొస్తుంది ఆ చూపు. వాణిశ్రీని పెళ్ళాడబోతున్నట్టు పిచ్చివాడెవడో ఓ శుభలేఖను వేసుకున్నాట! వాణిశ్రీ తనకు అత్యంత ఆత్మీయుడైన ఆంధ్ర ముఖ్యమంత్రితో మొరపెట్టుకుందట. "ఏంచెయ్యమంటావో చెప్పు, క్షణంలో చేసేస్తాను అతగాణ్ణి" అన్నారట ముఖ్యమంత్రి. మన ముఖ్య మంత్రి కొస్త మంచివాడుగనుక బ్రతికిపోయాడు ఆ పిచ్చివాడు! అదే శుక్లా అయితే చచ్చుండేవాడు వాణిశ్రీ ధర్మమాఅని!

అలుమగలు టైటిల్సు చూపిస్తున్నప్పుడు రాధా కృష్ణుల విగ్రహాల్ని చూపించారు. రాధాకృష్ణులు అలూ మగలా?

రాధ కృష్ణుడికి పెళ్ళాం కాదు.మేనత్త. వయస్సులోకూడా పెద్దది. నాలాగే కొస్త వయస్సూ వైశాల్యం అవసరం అనిపించివుంటుంది కృష్ణుడికి. లేవదీసుకు పక్కా పోయాడు ఆమె గానీ మొగుడి గుడిసెమీద ఓ గుద్దుగుద్ది! వయస్సులోనూ రొమేన్సులోనూ ఆరితేరిన వాళ్ళల అంగాల మధ్య నలిగే దానికి అలవాటుపడ్డ మగాడి సొంత పెళ్ళాలకి అంతగా పేరు రాదు!

సినిమాఘట్టాల్లోని పాత్రలు దినపత్రికలు మాత్రమే చదువుతున్నట్టు చూపెడతారు మన నిర్మాతలు. ఏం? వార పత్రికలూ కాగడాలూ చదవకూడదా?

దిన పత్రికలకు సహజంగా ఓ స్టేటస్సుంటుంది తక్కిన పీరియాడికల్స్ మీద. స్టేటస్ ఎక్కడుంటే అక్కడల్లా సాష్టాంగపడి దండం పెట్టి జోహారుచెయ్యడం అలవాటు చాలామంది నిర్మాతలకు. యీజోహారుకుం బ్రతుకుల కారణంగానే లక్షలు పోగొట్టుకుంటున్నారు హీరోలమెప్పు కోసం చిత్రాలు నడవడానికి థియేటర్లకు ఎదురిచ్చి? డబ్బులు రాకపోతే గోల పెడతారే తప్ప మనవాళ్ళు ఆ పాత చింతకాయపచ్చడి మన స్తత్వం మార్చుకోరు!

ప్రేక్షకుల నాడి శ్రీరామానాయుడికీ, శ్రీరాజేంద్రప్రసాద్‌కూ తెలిసినంతగా మరొకరికి తెలియకపోవడానికి కారణం?

అదృష్టం కలిసొచ్చినంత కాలం ఆ యిద్దరికే కాదు ఎవరికైనా దొరుకుతుందానాడి. ప్రజలనాడి తనకు బాగా తెలుసుననుకునేగదా మోసపోయింది నాడు పాపం ఇందిరాగాంధీ!! నాకూ దొరికిందామధ్య ఒకచోట ఒకచక్కని సుతిమెత్తని తెల్లటి ఎత్తుపల్లాల పొడుగైన నాడి! అత్తమామా ఎదురొచ్చి మీద పడుతుంటే భరించలేక కొన్నాళ్ళైనా కాస్తా రిలాక్స్‌గా వుండావని నేనే తప్పించుకు తిరిగానే మధ్య! చదరాబుల్లోళ్ళూ సోగాళ్ళతో బాటు బంగారు బొమ్మలూ చక్రవాకాలూ వుండకపోతే రిలీఫ్ అన్నదానికి అర్థం వుండదు !!

ఒక నటిగాని నటుడుగాని కాగడా చదువుతున్నప్పుడు ఎలా ఫీలవుతారు?

మంచి మంచివిషర్డనా పున్నప్పుడు కమ్మగా ఫీలవుతారు. నెక్స్ట సెంటెన్స్ లో నెక్స్ట్‌సెంటెన్స్‌లో ఏదో ఏదో పేలిపోతుంద నుకున్నప్పుడే కాస్తా దమ్ము తీసుకుని ముఖాలు మాడ్చుకుంటారు!

దంతుల రాజలింగయ్య-మంథాని

నా దృష్టిలో స్నేహితుని కంటె శత్రువు మెరుగు. శత్రువు మన లోపాల్ని విప్పి చూపిస్తాడు. తద్వారా ఆత్మ పరిశీలనకూ తప్పులుదిద్దుకుందుకూ అవకాశం ఏర్పడు తుంది. ఇది నా నమ్మకం. ఏం చెబుతారు మీరు?

మీరీమధ్య అక్కినేనిని కలవలేదుగదా కొంపదీసి! ఆయన యిలాటి సూక్తులే

(తరువాయి 11వ పేజీలో)



వాంఛలూ కోరికలూ రగిలే ఆడది సహజంగా అందగత్తె కానక్కర్లేదు. వాంఛలూ కోరికలూ రగిలే విగ్రహం అందగత్తెలన్న వాళ్ళకంటే విపరీతంగా ఆకర్షిస్తుంది. నట్టింట్లో చేరి వెనకనుంచి నడుం వాటేసుకున్నా తప్పించుకోవచ్చునేమో గాని యిలాటి ప్రశాంత నిర్జన ప్రదేశంలో దుబ్బుల్లోకి లాక్కుని మీద పారేసుకుంటే కాదనలేదు! ఎవరైనా చూసినప్పుడేగదా తప్పు! విశ్వభారతీ వారి 'తరం మారింది' లో రాజకుమారి లక్ష్మీకాంత్‌లు మనకు ఎండుగడ్డె మెరుగు ఉప్‌లాండ్స్ పరుపుల కంటే అన్నదేదో నిరూపించబోతున్నారు '!

ఎడిటర్స్ మెయిల్

గొల్లపూడి బాలచంద్ర—మద్రాసు

మీ మంజుల తెల్లగా వుంటుందా నల్లగా వుంటుందా?

నల్లగానే వుంటుంది లైట్లు తీసేశాక!

సి. వి. చలపతిరావు—గుడివాడ

నేను యిక్కడ స్టేట్ బేంక్‌లో హెడ్ క్లార్కునయాను. మీ ఏజంటు మీకు పంపించే డ్రాఫ్టు నేనే రాసాను. రాస్తున్నప్పుడు నాకెంతో సంతోషం కలిగింది ఎందుకో చెప్పగలరా?

ఆత్మీయతకు చెందిన అనుభూతి అది. ఓ అరవై లక్షలు పట్టుకొచ్చెయ్యండి బయటకు. బైటపడుతుందనుకుంటే, ఆ బైటపెట్టేవాళ్ళు ఎలాగూ బ్రతకరు! ప్రోబ్‌లూ ఎంక్వైరీలూ వస్తే అవి తేలేది పదేళ్ళ తర్వాతనేగదా!!

నిజానికి జయసుధ మొదళ్ళూ కుదుళ్ళూ జ్యోతిలక్ష్మిని వెక్కిరిస్తున్నాయి. విజృంభించమని చెప్పకూడదూ జ్యోతిలక్ష్మిలా?

పాపం, అన్నపూర్ణా మధుసూదనరావు గారి ప్రేమలేఖలు రిలీజైపోనివ్వండి. లేకపోతే అలాటి కొన్ని మంచి వీళ్ళైన చిత్రాలు దెబ్బతినే ప్రమాదముంటుంది మీరు చెప్పిన విజృంభణతో!!

ఎంత ప్రయత్నించినా అర్థంకావడంలేదు. ద్రౌపదిని పాండవులు ఏ పద్ధతిమీద ఎలా అనుభవించేవారో! కాస్త వివరిస్తారూ?

ఒక్కొక్క ఏడాది ఒక్కొక్కడి ఆధీనంలో వుండేది. అంటే ప్రతి ఒక్కడికీ తిరిగి అయిదేళ్ళకి అవకాశ మొచ్చేది కామన్ ఓటర్‌కి అయిదేళ్ళకోసారి ఓటు హక్కొచ్చినట్టు! "రిగ్గింగ్" వుండేదేమో మనం చెప్పలేం! వుండేవుంటుంది!!

పాండవుల్లో భీముడికీ అర్జునుడికీ ద్రౌపది కాక వేరే భార్యలున్నారు. పాపం, ధర్మరాజుకీ నకుల సహదేవులకీ వేరే భార్యలెందుకు లేరు?

రాజ్యమూ రమణీ వీర భోజ్యాలు. బలంగలవాడిదే భారతం! మన సినిమా వాళ్ళు కూడా ఆ పాత్రలకు ఎక్స్‌ట్రా వాళ్ళనేవేస్తారు "యిదేమిటని" అడగలేరుగనుక!

సృష్టివిద్య, తోటపని అంటారు స్కూళ్ళలో. అంటే ఏమిటి?

పేర్లయితే అవి పెట్టారే గాని అవేవీ నేర్పడంలేదు మనవాళ్ళు. అందుకే విద్యావిధానం మారాలంటాను నేను! కో ఎడ్యుకేషన్ వున్నప్పుడే తొందరగా నేర్చుకోగల పాఠాలు అవి!!

లతీపుద్దీన్ అహమ్మద్—సుల్తానాబాద్

సుధ ప్రద చిత్ర లక్ష్మి మాలినిలలో మీకు నచ్చిన వారెవరు? ఎందుచేత?

వుంటే గింటే ఆడదానికి కె. ఆర్ విజయ లావులూ వెడల్పులూ బరువులూ భారాలూ వుండాలి! లేదా కవితలా సన్నంగా పల్చగా పొడుగ్గా సరికొత్త కుర్రతనాలు తూగుతూ వుండాలి. "వయామీడియా" అంటే పడదు మనకి! నాచూ చెత్తా నిండిన పెద్దపెద్ద చెరువుల కంటె కాస్తలోతున్న పంట కాలవలకూ విరుచుకుపడే తరంగాలతో నిండిన సముద్రాలకూ ఓటేస్తాను నేను. అందుకే యిన్నాళ్ళు గడిచినా యింకా మామంజులంటే అంత మోజు నాకు!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైద్రాబాద్

మగవాణ్ణి చూడగానే ఆడది పైట సర్దుకుంటుంది ఎందుకు? పది పత్రికల్లో పదిరకాల జవాబులు చదివాను. సంతృప్తికలగలేదు. మీరేమంటారు?

మగవాడి దృష్టిముందుగా పడేది అక్కడే నన్న సృష్టిసత్యం మగవాడికంటె ఆడదానికే ఎక్కువ తెలుసు గనుక. మొగుడికి కావలసినా పరాయి వాడిక్కావలసినా బిడ్డక్కావలసినా అదేగదా!

కె. ఎస్. రావు—రాజోలు

కొన్నాళ్ళు పోయేప్పటికి సినిమాతారకు అంతకు ముందున్న సీటు రెండు రెట్లు పెరుగుతుంది సెక్సీగా! ఎందుకొస్తుందీ పెరుగుదల?

ఇరవై నాలుగ్గంటలూ నిలబడి వుండమో కూర్చుని వుండడమో వాళ్ళ కలవాటు షూటింగుల్లో. శృంగార సందర్భాల్లోకూడా మగవాడి మొత్తం ఒత్తిడి అక్కడే వుంటుంది. కాగా క్రమంగా పైకండలన్నీ క్రిందకు జారి అక్కడ పేరుకుని పోవడం సహజం! ఎండిపోయినా ఎంతో ఆకర్షిస్తారు కొందరు. బొద్దుగా ఎదిగినా ఆకర్షణగా కనబడరుకొందరు. కారణం?

ఎండదం ఎదగడం ప్రధానంకాదు ఆకర్షించడానికి. ఆకర్షణ అన్నది ముఖంలో వుంటుంది మూడువంతులు. "ఛాల్లే! ఎన్ని చూళ్ళేదు యిలాంటివి. కానియ్ తొందరగా...." అన్న ముఖంపెట్టిన దాని దగ్గర మూడు నిమిషాలుండలేం తక్కిన స్పేర్‌పార్ట్సన్నీ ఎంతెంత ఎత్తులూ లావులూ కులుకుతున్నా. మనకంటె తనే పెనవేసుకుని, మనకంటె తనకేసుఖం ముందుకావాలన్నంత పనితనం ప్రదర్శించగలిగిన దానిముఖంలో కళ్ళలో ముక్కులో పెదవుల్లో స్వర్గాన్ని చవిచూడగలం తక్కిన ఎస్సెట్సన్నవి ఎక్కడ ఏవిలేకపోయినా!! నాకు ముప్ఫయ్ ఏళ్ళుదాటిన ప్రౌఢతో

(తరువాయి 10వ పేజీలో)



అక్కడున్న చందమామనుబట్టి అది రాత్రి సమయంగానూ గోడకి వేళ్ళాడుతున్న పసిపాప బొమ్మను బట్టి ఆయింటిని ఒక చక్కని సంసారంగానూ వూహించుకోగలమేగాని పెనవేసుకుపోయే ఆ కౌగిలింతనుబట్టి ఆమె అతగాడి సొంత పెళ్ళాంగా మాత్రం అంగీకరించలేము. పెళ్ళాం పుట్టింటికెళ్ళగా అదే సమయమనుకుని రెండాం దలిచ్చి తెప్పించుకున్నదైనా కావచ్చు, లేక ఎవరూలేని సమయం చూసుకుని మరో కొంపలోకి అతగాడు దుర్క్రమజైనా జరిపి వుండచ్చు! వీళ్ళెవరో ఎందుకిలా కొత్తకొత్తగా తరితీపులతో కరుచుకు పోయారో లావణ్యావారి 'గంగ యమున సరస్వతి' చిత్రంలో తెలుస్తుంది మనకు!

కిచకిచలు

అక్కినేని 53 వ జన్మదినోత్సవ సందర్భంగా హైద్రాబాద్‌లో ఒక సభలో ప్రసంగిస్తూ వాణిశ్రీ "నా వయస్సు అక్కినేని వయస్సులో సగం" అంది. అంటే కొంచెం తగ్గించి వాణిశ్రీ వయస్సు 26 సంవత్సరాలే అనుకుందాం! వాణిశ్రీ 1962 లో భీష్మ ద్వారా సినిమాల్లో ప్రవేశించింది. కాగా భీష్మలో ఆమె తన 11వ ఏట నటించింది! పదకొండేళ్ళకే అవీ యివీ ఆడదానికి కావలసినవన్నీ వచ్చేశాయి ఆమెకు!!

జయమాలిని వయస్సు 17 ఏళ్ళట. సినిమారంగంలోకి తన 14 వ ఏట ప్రవేశించిందట. 14 ఏళ్ళ వయస్సులోనే జ్యోతిలక్ష్మి అంతటి దాన్ని కూడా తన ఒంపు సొంపులతో ఆరితేరిన సెక్స్ జిమ్మిక్కుల్తో ఓడించి పారేసింది! గమ్మత్తుగానే వుంది మరి!!

దీప వయస్సు పాపం 15 ఏళ్ళట! ఛాక్లెట్లు తెగతింటే వచ్చేసిందట ఆమెకింతఒళ్ళు! 'అందమె ఆనందం' చూస్తే ఆమె వయస్సెంతో తెలుస్తుంది! ఛాక్లెట్లు తింటే 15 ఏళ్ళకి పాతికేళ్ళ పెద్ద పెద్ద మూటల్లాటి బరువు లేర్పడతాయన్నమాట!!

ఫటాఫట్ జయలక్ష్మి వయస్సు 18 సం॥లు. 1970 లో "ఇద్దరు అమ్మాయిలు" ద్వారా తెలుగు వాళ్ళకి కనిపించింది. కాగా ఆ పదో సంవత్సరంలో కూడా ఆ విగ్రహం యింతనిండుగానే వుంది! ఇంతింత అవయవాలూ వున్నాయి!!

జయప్రద యిటీవల 19వ జన్మదినోత్సవం జరుపుకుంది. ఇంటర్మీడియట్ పూర్తయాక సినిమాల్లో చేరింది! కనీసం 17 ఏళ్ళు పూర్తికావాలి ఇంటర్మీడియట్ పూర్తికావాలంటే. కాని ఆమె చెబుతున్న లెక్కల ప్రకారం 'భూమికోసం' విడుదల నాటికి (1974) ఆమె వయస్సు పదహారేళ్ళు! భారత ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పటేల్ లెక్కల ట్యూషన్ నేర్చుకోక తప్పదిక్కడ!

తాను పుట్టకముందు వచ్చిన 'కీలుగుఱ్ఱం' నాటికే జమున "సినిమాల్ని విమర్శాత్మక దృష్టితో చూద్దానికి" అలవాటు పడిందట! కాగా ఆ వయస్సును 1977 నాటికి అంచనా వేసుకుంటే ఎంత తేలుతుంది?— ఒక్కటి నిజం. మన కొత్తతారలందరి కంటె కొత్త సొంపులు కనిపిస్తాయిప్పటికీ ఆమెలో. బహుశా జమున కూడా ఛాక్లెట్లే తినేసి వుంటుంది!!!

1970 వరకూ కృష్ణకుమారి హీరోయినే. అంతా ఏడేళ్ళలో మరో పాతికేళ్ళు ఎదిగిపోయింది. పాపం ఛాక్లెట్స్ సీక్రెట్ తెలిసుండదు!!

పతంగి రవీంద్ర శ్రీనివాస్

కొత్తగూడెం

పరకాయప్రవేశం

వ్యభిచారం చేశాను: ఆఫీసరు అరెస్టుచేశాడు: అదోలాచూశాను కోర్టులో: అంతే: ఆఫీసరే ఫైన్ కట్టేశాడు: తర్వాత నన్నొదల్లేదు: ఇద్దరం సుఖపడ్డాం: నాకోసం బాగా సంపాదించేవాడు: అవినీతి నేరాలమీద ఉద్యోగం పోయింది: తర్వాత ఏమైపోయాడో యేమో!



అందం అంటే యిది అన్న నిర్వచనమేది లేదు నిఘంటువుల్లో. లావులూ చుట్టు కొలతలూ పొడుచుకొచ్చే ఎత్తులూ కొందరాడవాళ్ళ అందానికి కళగా వుంటాయి. విజయభాను పెద్ద అందగత్తె కాదు. కాని ఆ విగ్రహంలోకి చూసినప్పుడల్లా కరుకైన మగతనం ఉన్నవాడికి పెద్ద అవస్థే! ముందు మురిపెంగా 'కిందల' మీద చెయ్యేసాడు సాక్షి. "నీ ముఖం అక్కడేముంది యిక్కడ చూడు" అంది చేతులు పైకెత్తి భాను! కింద నిలబడతాడో సడన్‌గా లేచి పైకి ఎగబ్రాకుతాడో రవీంద్రా వారి 'లామేకేజ్' లో చూద్దాం!!

సుఖం అందరికీకావాలి: ఒద్దనేవాళ్ళుండరు: కాని శిక్షపడ్డ వాళ్ళనిచూసి నవ్వుతారు: గుబ్బుగా చెప్పుకుంటారు: వీరికి వేధనలు:చచ్చుశవాలు!

హల్లో శర్మగారూ! ఏమిటి? ఎలా వున్నారు?

నమస్తే వరలక్ష్మి! నేనే నిన్ను పలకరిద్దామని వస్తుంటే నువ్వే ఎదురొచ్చేశావేమిటి?

నేను ఎదురాకపోతే మీరు మళ్ళీ దారి మార్చి ఎటైనాపోతే!

పోతే? ఏమిట్ట నష్టం నీకు?

కంపెనీ లేక బోరుకొడుతోంది. మీరు దొరికారు. దొరికినట్టే దొరికి జారిపోతే ఎలావుంటుందేమిటి మరి!

ఏదో మరీ ఎక్కడికో ఎక్కించేస్తున్నావు నన్ను!

ఎక్కగలవాళ్ళనేగదా ఎక్కించుకునేది!

నువ్వు నాకంటె సిసింద్రీవి! కొంత భాష నీ దగ్గర నేర్చుకున్నదే నేను!

మరీ పొగిడెయ్యకండి!

అది సరే! ఊరంతా గొడవ—పోలీసులు అరెస్టు చేశారట నిన్ను?

దేనికి?

వ్యభిచారం చేశానని!

నా తల్లే! ఎంత చక్కగా చెప్పేశావు నదురూ బెదురూ లేకుండా!

ఏం? భయం దేనికి, జరిగింది చెప్పుకుందుకు!

అందరూ చెప్పుకోరుగా!

అది వాళ్ళ ఖర్మ!

అప్పటికే నువ్వేదో ఘనకార్యం సాధించినట్టు! ఇన్ని చిత్రాల్లో నటిస్తున్నావు. ఇంత సంపాదిస్తున్నావు. ఇంకా ఎందు కాపాడుకుని? ఉన్నది చాలదా?

ఉన్నదానితో అందరూ సంతృప్తి పడగలరా?

ఇంకా సంపాదించి ఏం చేస్తావు?

సంపాదనకోసమే చేశానని ఎందుకనుకోవాలి మీరు?

మరి?

సుఖం కోసం చెయ్యకూడదా?

సుఖం కావాలనుకుంటే హాయిగా పెళ్ళి చేసుకోకూడదూ మంచి కుర్రాణ్ణి ఒకణ్ణి చూసుకుని!

మంచి పెళ్ళాలు వున్నవాళ్ళందరూ ఆ పెళ్ళాలతోనే సుఖపడుతున్నారా! ఇంట్లో రంభల్లాటి వాళ్ళని పెట్టుకుని నాలాటి వాళ్ళకోసం పరుగులు పెట్టడం లేదూ?

మగవాడికీ ఆడదానికీ తేడా లేదూ?

ఏమిట్ట తేడా! మీరు చేస్తే ఒప్పూ మేం చేస్తే తప్పూనా?

తప్పుగనుకనే గదా పోలీసులు పట్టుకున్నారు. ఫైన్‌కట్టి వచ్చావు?

అదిచట్టం! చట్టాన్ని ధిక్కరించలేంగదా?

కాగా వ్యభిచారం చట్టరీత్యా తప్పని తెలిసి ఎందుకు చేశావు?

సుఖంవేరు, చట్టంవేరు. చట్టానికి సుఖమక్కర్లేదు. శిక్షే దానిబుద్ధి!

నీ ధోరణి నా కర్థం కావటంలేదు. వ్యభిచారం తప్పని తెలిసి ఎందుకు చేశావని అడుగుతున్నాను!

సుఖం కోసం అని చెప్పానుగా! మద్రాసులో ప్రొహిబిషన్ వుంది, తాగడం తప్పని తెలిసికూడా ఎందరు తాగడంలేదు? అందరూ పట్టుబడుతున్నారా?

కొందరు పట్టుబడుతున్నారు!

అందుకే చెబుతున్నాను. తాగేవాళ్ళందరూ పట్టుబడి పోవడంలేదు. వ్యభిచారం చేసే వాళ్ళందరూ కూడా పట్టుబడిపోవడంలేదు. ఏది ఎవరు చేసినా అది వాళ్ళవాళ్ళ సుఖంకోసమూ ఆనందం కోసమూ చేస్తారు. నేనూ అదే చేశాను. ఖర్మకాలి దొరికి పోయాను! సుఖం అందరికీ కావాలి. అందరూ అనుభవిస్తున్నారు. కాని కొందరే దొరికి పోతున్నారు. దొరికిపోయిన వాళ్ళది తప్పనుకుంటే దొరకని వాళ్ళందరిదీ ఒప్పు అనుకోవచ్చుగా మరి!

దొరకనంతవరకూ దొరలే. అది నిజమే! ఒప్పుకుంటాను!

అందుచేత దొరికి పోవడం తప్పుగాని సుఖంపడడంలో సుఖపడాలనుకోవడంలో తప్పులేదుగా!

వెర్రి కుదిరింది తలకు రోకలి చుట్టమన్నట్టుగా వుంది నీ వాదం! చట్టం ఒకటి వుంది. అవినీతిని శిక్షిస్తుందని. అది తెలిసికూడా....!

ఆగండి! నేను చిన్నదాన్ని. రాజకీయాలు తెలియనిదాన్ని. చట్టం అన్నారే ఆ చట్టాన్ని మనం మార్చలేం పోవచ్చుగాని తిరస్కరించ వచ్చునుగా?

అర్థం కాలేదు!

కాదుటండి మీకు! తనకూ తన ఉనికికీ తన పదవికీ అడ్డొచ్చిన చట్టాన్ని ఇందిరాగాంధీ తన యిష్టమొచ్చినట్టు ముక్కముక్కలుగా చించి పారేసి తనకు అనుకూలంగా వుండేలా కొత్తగా రాసుకోలేదూ!

రాసుకుంది!

అది ఆమె చేసుకోగలిగింది ఒక అంతస్తులో వుంది గనుక. నేనుచేసుకోలేకపోయాను పోలీసు వాళ్ళ దృష్టిలో అల్ప ప్రాణిని గనుక. అంతమాత్రాన నేను చేసింది తప్పెలా అవుతుంది! నేనే ప్రధానమంత్రినయితే సుఖాన్ని చట్టబద్ధం చేసేదాన్ని!

బాగుబాగు! మా అదృష్టం బాగుంది! ఇంతకీ నువ్వుచేసింది తప్పుకాదంటావ్!

కాదు కాదు కాదు! ఆమాట చట్టం అంది. అంతే!

కాని అందరూ నీలాగ వ్యక్తిగత సుఖం కోసమే వ్యభిచారం చేస్తున్నారంటావా?

కాకపోవచ్చు. చాలామంది డబ్బు కోసం చేస్తారు. మరింత మరింత దాచుకోవాలని చేస్తారు!

అది తప్పుకాదా? అదీ ఒప్పేనంటావా?

ఆ చేసేవాళ్ళు కూడా డబ్బుకోసం చెయ్యడం లేదు. అది కూడా నిజమే!



రెడీఫర్ టేక్! లాక్కునేవాడిదే ఆలస్యం! కొత్తపెళ్ళి కూతురు ఒళ్ళెంత గుబగుబలాడుతూ చవులూరిస్తుందో చూసంత సిగ్గుతో క్రిందికి జారడం సహజం. ఈ కాలపు పెళ్ళికూతుళ్ళకు 'కొంత కథ' సాగిన తర్వాతనే మూడుముళ్ళు పడుతుండబట్టి ప్రభ తగుపరిచయంతో పైకే నిలబెట్టింది చూపు! విగ్రహానికి దీటైన కాన్తి కండ పుష్టికూడా ఏర్పడిందిప్పుడు. ఏ అదృష్టవంతుడి పక్క సార్థకత సాధించుకుందో రాజేశ్వరి చిత్రావారి 'తల్లే చల్లని దైవం' చిత్రంలో చూద్దాం! దర్శకుడు గోపీ!

ఇప్పుడేకదా చాలామంది డబ్బుకోసం చేస్తారన్నావ్?

అవును. డబ్బుకోసం చేస్తున్న మాట నిజమే. కాని ఆ డబ్బు ఆ పని చేసే వాళ్ళకక్కర్లేదు!

ఎవరికోసం ఆ డబ్బు మరి?

వాళ్ళ అమ్మలకోసం, నాన్నలకోసం, ఆశరీరంమీద ఆధారపడి బ్రతికే వాళ్ళకోసం! మగాడిలాగే ఆడదికూడా సుఖంకోసమే చేస్తుంది ఏది చేసినా. కాని అయిన వాళ్ళు ఆమె సొంత ఉద్దేశాల్ని పాతిపెట్టి సుఖంకాని సుఖాల్ని సమకూర్చి బ్రతికేస్తూవుంటారు! అప్పుడాపిల్ల చేసిన తప్పేమిటి చెప్పండి! వ్యభిచారం నేరమైతే చేసిన దాన్ని పట్టుకుపోతారే తప్ప, ఆ చేయించిన వాళ్ళని పట్టుకెళ్ళరెందుకు? అలాటి ఆడదానికి చెయ్యడం తప్పని సరి! కాని చేయించినవాళ్ళో?!

బాగుంది నీ ప్రశ్న! ఎవరో వెనకాల వుండి చేయిస్తూవుండచ్చు. కాని చేసిందే కదా కౌంట్‌లోకి వస్తుంది?

ఎలా వస్తుంది? వెనక జర్నలిష్టు లక్ష్మీకాంతాన్ని ఎవరో పొడిచిచంపేశారు వాళ్ళు దొరికారో లేదో నాకు తెలియదు కాని చంపించినందుకేగా కృష్ణన్‌కీ త్యాగరాజభాగవతార్‌కి శిక్ష పడ్డది?

అవును!

అక్కడ అపని చేయించిన వాళ్ళను పట్టుకుని శిక్షించగలిగినప్పుడు, యిక్కడ పాపం ఓ అమాయకురాల్ని అడ్డం పెట్టుకుని వెనకవుండి ఆ వ్యాపారం చేయిస్తున్నవాళ్ళు మాత్రం శిక్షార్హులుకారా?

ఇంత 'లా' ఎప్పుడు చదివావు నువ్వు!

నాముఖం! నాకు చదువొస్తేగదా!!

మరి!

చదవలేదు—చాలా సార్లు విన్నాను. విన్నది ఒంట బట్టించుకున్నాను!

అంత గొప్ప గురువెవడమ్మా దొరికాడు నీకు?

ఒకడేమిటి? మీలాటివాళ్ళు తగులుతూనే వుంటారుగా నాసుఖసందర్భాల్లో!

అంటే!

నాకు సుఖంకావాలి. నా టేస్టుకి తెలివైనవాడూకుర్రాడూ అందగాడూ అర్గు చెయ్యగలవాడూకావాలి. నా సుఖం నాకూ వాళ్ళ సుఖం వాళ్ళకీ దక్కాక కబుర్లలో పడతాం కాస్సేపు. మొదటి రౌండ్‌కీ రెండో రౌండ్‌కీ మధ్య!

ఈ రెండో రౌండ్ అనేమాట ఎక్కడ దొరికింది నీకు?

చాలామాటలు మీరు కాయిన్ చేసినవే!

చంపావు! నన్నుకూడా యిరికిస్తున్నావే!

ఏం! భయందేనికి నిజం ఒప్పుకుందుకు! ఓ రాత్రి ఓ అర్జంటు పని మీద మీ యింటికొచ్చిన నన్ను కురుస్తున్న పెద్దవర్షం పేరుతో అర్థాంతరంగా ఆపేసి తలుపేసి మీద పడలేదూ మీరు! తెల్లవార్లూఎక్కడున్నానో తెలియక మావాళ్ళు వూరంతా కుక్క తిరుగుడు తిరగలేదూ!

మెల్లిగామాట్లాడు! నాపరువుకూడా తీసేలావున్నావ్!

అయ్యో! శర్మగారూ! మనకి పరువమూ వుంటే ఫోను. లేకపోతే రమ్మన్నారు! ఉన్నది పోతుందనుకోవడమూ లేనిది రాబట్టుకోవాలనుకోవడమూ రెండూ భ్రమలే!

బాగుంది వరస! ఇంతకీ నువ్వు వ్యభిచార నేరం మీద అరెస్టు అయిన సంగతి విని వూరంతా గుబ్బుగా చెప్పుకుంటుంటే సిగ్గెయ్యడం లేదూ నీకు?

వాళ్ళ గొడవలు వాళ్ళు పడక నాగురించే చెప్పుకోవడం దేనికి బుద్ధి లేక! నేనేదో సుఖపడిపోతున్నాననో సంపాదించేసుకుంటున్నాననో యీర్ష్య తప్ప మరేముందందులో! పేరే పనేదీ లేని చేతకాని వాజమ్మలు సిగ్గుపడాలిగాని నా కెందుకు సిగ్గు!!

అంటే పెధవ కబుర్లు మానేసి ఓపికుంటే అందర్నీ నీలాగే సుఖపడమంటావ్?

కోరికుంటే! లేనివాళ్ళకి మనం తెచ్చి పెట్టలేంకదా!

అది నిజం! పోతే. వినాలనివుంది నీజీవితంలో ఒక రసవద్ఘట్టం ఏదైనా చెబుతావూ?

